


యువత కోసం
రాజీవ్ యువ వికాసం

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..


WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -15 బుధవారం12 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజీలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Districts

## గ్రూప్ -2 ఫలితాలు విడుదల

- గతేడాది డిసెంబర్ 15, 16 తేదీల్లో పరీక్షల నిర్వహణ
- 600 మార్కులకు 447.088 మార్కులతో
- తొలి ర్యాంకు సాధించిన వెంకట హర్షవర్ధన్
- టాప్ 31 ర్యాంకులలో అందరూ అబ్బాయిలే
- లక్కిరెడ్డి వినిషారెడ్డికు 32వ ర్యాంకు



## రెండునెలల్లో ట్రిపుల్ ఆర్‌కు అనుమతులు

- కేంద్రమంత్రి గడ్కరీ హామీ ఇచ్చారు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,మార్చి11(జర్నలిస్ట్ వార్త):** రీజినల్ రింగ్‌రోడ్డు కు సంబంధించిన అన్ని అనుమతులు రెండు నెలల్లో ఇస్తామని, అన్ని క్లియరెన్స్‌లు వచ్చాక ప్రధాని దృష్టికి తీసుకెళ్తామని కేంద్ర మంత్రి గడ్కరీ హామీ ఇచ్చారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు



# నేటినుంచి అసెంబ్లీ

- నేటినుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- ఉదయం 11 గంటలకు గవర్నర్ ప్రసంగం
- అసెంబ్లీ వద్ద మూడంచెల భద్రతా ఏర్పాట్లు
- ప్రభుత్వాన్ని నిలదీసేలా బిఆర్ఎస్ సన్నద్ధం

హైదరాబాద్ **మార్చి11(జర్నలిస్ట్ వార్త):** బుధవారం నుంచి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇకపోతే ఇప్పటికే అధికారులతో స్పీకర్ ప్రసాదరావు సమీక్షించారు. పలు సూచనలు చేశారు. అసెంబ్లీ పరిసరాల్లో 144 సెక్షన్ అమల్లోకి వచ్చింది.. తొలిరోజు ఉభయ సభల సభ్యులను ఉద్దేశించి గవర్నర్ జిజష్టుదేవ్ వర్మ ప్రసంగిస్తారు. 13న గవర్నర్ ప్రసంగంపై చర్చ ఉంటుంది.



## నరేంద్ర మోదీకి మారిషస్ దేశ అత్యున్నత పురస్కారం

- మారిషస్ పర్యటనలో ప్రధాని మోడీ
- అత్యున్నత పురస్కారంతో సత్కారం
- మారిషస్ అధ్యక్షుడికి గంగాజలాన్ని
- కానుకగా ఇచ్చిన నరేంద్ర మోడీ
- గంగాజలంతో పాటు పలు
- బహుమతులు అందజేసిన
- నరేంద్ర మోడీ
- మారిషస్ అధ్యక్షుడు ఇచ్చిన
- విందులో పాల్గొన్న నరేంద్ర మోడీ


2లో

## నీళ్లను ఆంధ్రాకు వదిలి తెలంగాణలో పంటలను ఎండబెడుతున్నారు

- కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పక్కన పెట్టిందని కేటీఆర్ విమర్శ
- కాంగ్రెస్ వచ్చింది... కరవు తెచ్చిందని ఎద్దేవా
- బీఆర్ఎస్ హయాంలో రెండు పంటలకు నీరు ఇచ్చామన్న కేటీఆర్

**హైదరాబాద్‌మార్చి11(జర్నలిస్ట్ వార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పక్కనపెట్టి, నీళ్లను ఆంధ్రాకు వదిలిపెట్టడం ద్వారా తెలంగాణలో పంటలను ఎండబెడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతులు రెండు పంటలు పండించుకోవడానికి నీళ్లు ఇచ్చామని అన్నారు. ఈరోజు ఆయన మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది...మిగతాది 2లో...



## పైడి జయరాజ్, కాంతారావు పేర్లపై ప్రత్యేక అవార్డులు

- ఈనెల 13వ తేదీ నుంచి గద్దర్ అవార్డుల కోసం దరఖాస్తుల ఆహ్వానం
- జిఓ జారీ చేసిన ప్రభుత్వం


2లో

## నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదిలోనూ సీట్లు పెరుగుతాయి

- తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలలో సీట్లు పెరుగుతాయన్న రాజ్‌నాథ్ సింగ్
- పునర్విభజన ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా ఉంటుందన్న రాజ్‌నాథ్ సింగ్
- అభ్యంతరాలు ఉంటే ఆ అంశాలను స్టాలిన్ లేవనెత్తవచ్చన్న కేంద్ర మంత్రి


2లో

# ప్రభుత్వ తీరును ఎండగడదాం

- అసెంబ్లీలో సమస్యలపై పోరాడుదాం
- బీఆర్‌ఎస్‌ఎల్పీలో సమావేశంలో కెసిఆర్ కీలక ఆదేశాలు

హైదరాబాద్ **మార్చి11(జర్నలిస్ట్ వార్త):** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి , అసెంబ్లీలో విపక్షనేత కేసీఆర్ అసెంబ్లీకి రానున్నారు. నేనూ వస్తున్నా..మీరంతా రావాలి..సమస్యలపై పోరాడుదాం అని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 9:30 నిమిషాలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని సూచించారు. ప్రతిరోజూ అసెంబ్లీకి తప్పకుండా హాజరుకావాలని సూచించారు. అరగంట ముందుగా 9:30 కే అసెంబ్లీకి రావాలని పిలుపునిచ్చారు.మిగతాది 2లో...



## పాకిస్థాన్ లో రైలును హైజాక్

- బలూచిస్థాన్ కోసం పోరాడుతున్న బీఎల్ఏ
- జఫ్ఫార్ ఎక్స్ ప్రెస్ రైలుపై దాడి
- బందీలుగా 400 మంది ప్రయాణికులు


2లో

## సొరంగంలోకి రోబోలు

- నేటినుంచి సహాయక చర్యల్లో మరమనుషులు
- కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసుకున్న అన్వి సంస్థ
- సొరంగంలో మరో మృతదేహం ఆనవాలు


2లో

# ధర్మసాగర్ కు నీటిని పంపు చేస్తే ఊరుకునేది లేదు.

## -చలివాగు పంపు హౌస్ వద్ద ధర్నా నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర.

**శాయంపేట/మార్చి11(జర్నలిస్ట్ వార్త):** ధర్మసాగర్ కు నీటిని పంపు చేస్తే ఊరుకునే సమస్య లేదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటనారాయణ రెడ్డి అన్నారు. మంగళవారం భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఆధ్వర్యంలో రైతులు,బిఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులతో కలిసి శాయంపేట మండలం,జోగంపల్లి గ్రామంలోని చలివాగు ప్రాజెక్ట్ వద్ద ధర్నా నిర్వహించారు.సాగు నీటి కోసం రమణన్న పోరుబాట కార్యక్రమానికి రైతులు భారీగా తరలివచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి పంపు హౌస్ సి ఈ అశోక్ కుమార్ కి ప్రాజెక్ట్ వద్ద నుండి ఫోన్ చేసి చలివాగు ప్రాజెక్ట్ లో కనీసం 15 అడుగుల నీటిమట్టం ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. చలివాగు ఆయకట్ట క్రింద పండే పొలాలకు సాగు నీరు విడుదల చేసిన తరువాతే ధర్మసాగర్ కి నీటిని పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఇక్కడి రైతులు రైతులు ధర్మసాగర్ లోని రైతులు అన్నట్టు ఇక్కడి పంట పొలాలను ఎండబెట్టి పైకి నీటిని తీసుకెళ్ళాలని చూస్తే, ఊరుకునేది లేదని,పంపు మోటార్లు బంధు పెడతామని హెచ్చరించారు. అన్నపూర్ణ రాష్ట్రంగా




ఉన్న నా తెలంగాణ రాష్ట్రాన్ని అనాలోచిత పరిపాలన అసమర్ధత వల్ల, చేతకానితనం వల్ల ఈ రోజు రైతులు ఎంతో ఆందోళనతో తీవ్రమైన నిరాశ నిస్పృహల మధ్య రైతులు ఉన్నారన్నారు. అందుకే ఈ రోజు రైతుల పక్షాన,ప్రజల పక్షాన చలివాగు ప్రాజెక్టు వద్ద ధర్నా చేయాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. జనవరి నెలలో దాదాపు నెల రోజుల పాటు చలివాగు ప్రాజెక్ట్ లోకి నీటి పంపిణీ జరగలేదు ఎందుకు జరగలేదు అంటే కాంట్రాక్టర్కి ఇవ్వాల్సిన 4 నుండి 5 కోట్ల రూపాయల బిల్లు ఇవ్వకపోవడం, స్పందించకపోవడంతో అక్కడి వర్కర్స్ జీతాలు ఇవ్వకపోవడం వల్ల పంపింగ్ బంధు చేయడంతో ఈ సమస్య ఏర్పడిందని వివరించారు. రైతులకు సంబంధించిన విషయంలో పూర్తి నిర్లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే అసమర్థత చాలా స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఎంఎల్ఏ గా అధికార పక్షంలో ఉన్నప్పుడు,నాకు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఫోన్ వచ్చినప్పటికీ నేను ఎమ్మెల్యేగా ఒక్కటే చెప్పిన నా రైతుల పంట పొలాలు బంధు పెట్టి పైకి నీటిని పంపు చేయలేనని ఖరాఖండిగా చెప్పి ఆ రోజు చలివాగు పంపు మోటార్లు బంధు పెట్టి చలివాగు ఆయకట్టు పొలాలకు నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. ఈ రోజు ప్రభుత్వాన్ని ఒక్కటే డిమాండ్ చేస్తున్నాం, పైనుండే పొలాలకు నీళ్లు పోతాయి ఇక్కడి పంట పొలాలు ఎండగొడితే మాత్రం ఎకరాకు రూ.50000/- ల నష్ట పరిహారం ఈ ప్రభుత్వం బేషరతుగా ఇవ్వకపోతే మాత్రం ఖచ్చితంగా ఈ ప్రభుత్వాన్ని ఎండగడతామని డిమాండ్ చేశారు.ఇరిగేషన్ అధికారులతో మాట్లాడిన మాట్లాడంతో ఇరిగేషన్ ఈఈ 6 రోజుల లోపుల 15 అడుగుల నీటిమట్టం తీసుకొస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శాయంపేట, గోరికొత్తపల్లి,రేగొండ,చిట్యాల, మొగుళ్ళపల్లి బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసనికి దోహద పాడుతాయి

## -అదనపు కలెక్టర్ విజయలక్ష్మి

**భూపాలపల్లి/మార్చి11(జర్నలిస్ట్ వార్త):** క్రీడలు మానసిక ఉల్లాసనికి దోహద పాడుతాయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు.మంగళవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం లో కలెక్టర్ ఆదేశాలతో క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి హాజరై మాట్లాడుతూ క్రీడలు అనేవి మానసికంగా ఉత్సాహం కలిగిస్తాయని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమన్నారు. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈ ఆటల పోటీలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి శ్రీమతి మల్లీశ్వరి మాట్లాడుతూ పాటల పోటీల్లో ఓటమి చెందితే బాధపడొద్దని గెలుపు వస్తే ఉప్పొంగి పోవద్దన్నారు. సమాజంలో ప్రతి దానిలో గెలుపోటములు సహజమని, తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రాధిక,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ,అంగన్వాడీ టీచర్లు, కలెక్టరేట్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.



# ఆశ వర్కర్ నియామకంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు

## -విచారణ చేపట్టిన అధికారులు



రాయపర్తి/మార్చి11(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండలంలోని గట్టికల్ గ్రామ ఆశ వర్కర్ మాదారపు సుకన్యను అక్రమంగా నియమించారని గ్రామానికి చెందిన దాసరి సువర్ణ కలెక్టర్ కార్యాలయంలో ఇటీవల ఫిర్యాదు చేయగా పై అధికారుల ఆదేశానుసారం మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విచారణ అధికారి డిసిహెచ్ఓ రామ్మూర్తి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సుకన్య సర్టిఫికెట్లను ఆమె జాయినింగ్ రిపోర్టులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్ మాదారపు సుకన్య పై గ్రామస్తులు చేసిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టడం జరిగిందని ఇట్టి విచారణ నివేదికను జిల్లా కలెక్టర్ కు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారిని సి హెచ్ ఓ జ్ఞాన సుందరి, సీనియర్ అసిస్టెంట్ నాదిరాం, శ్రావణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా సాగు నీరు అందించాలి

## -వరంగల్ కలెక్టర్ సత్య శారద

రాయపర్తి/మార్చి11(జర్నలిస్ట్ వార్త): రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ డిబిఎమ్ 54, 57 కాలువ ద్వారా రబి కాలానికి పంటలకు సాగు నీరు అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.మంగళవారం మండలంలోని మైలారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను ఈ సందర్భంగా రిజర్వాయర్ నీటి విలువ సామర్థ్యం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. నీటి విడుదల విషయంలో అధికారులు జాగ్రత్తలు తీసుకొని రబీ కాలానికి పంట చేతికొచ్చే వరకు రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా సాగునీరు అందించాలని అన్నారు.



అనంతరం మహబూబ్నగర్, ఊకల్, గట్టికల్, జగన్నాథపల్లి గ్రామాలలో క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి వ్యవసాయ పంట పొలాలకు సాగునీరు అందుతున్న తీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఇరిగేషన్ ఈఈ



రమేష్ బాబు, డిఈ కిరణ్ కుమార్, తహసిల్దార్ ఏం శ్రీనివాస్, ఎంపీడీవో జి కిషన్ నాయక్, మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం, ఇరిగేషన్ ఏఈలు బాలదాస్, మల్సూర్ నాయక్,ఆర్ఐ చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్,పెస్టిసైడ్స్ సంఘం మండల అధ్యక్షునిగా సతీష్



రాయపర్తి/మార్చి11( జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల ఫర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్, సీడ్స్ మండల కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం మండల అధ్యక్షునిగా అల్లాడి సతీష్, ఉపాధ్యక్షునిగా తాళ్లపల్లి మధుసూదన్, కార్యదర్శిగా కసర బోయిన రాజు, కోశాధికారిగా ఉప్పుగల్లు సురేందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు అల్లాడి సతీష్ మాట్లాడుతూ ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ వ్యాపారులకు ఏమైనా సమస్యల ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో రమేష్, సంపత్,రాజశేఖర్,అనిల్, నారాయణ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల సమగ్ర వివరాలను స్టాక్ బుక్ లో నమోదు చేయాలి

## -జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ

**రాయపర్తి/మార్చి11(జర్నలిస్ట్ వార్త):** ఎరువులు,విత్తనాల సమగ్ర వివరాలను స్టాక్ బుక్ లో నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పురుగుమందుల డీలర్లకు ఆన్లైన్లో పురుగు మందుల స్టాక్ వివరాలు ఏ విధంగా నమోదు చేయాలనే విషయంపై ట్రైనింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి అనురాధ మాట్లాడుతూ ఫర్టీలైజర్స్ యజమానులు సేల్ ఇన్ వాయిస్ స్టాక్ రిజిస్టర్లు ఇన్వాయిస్ లో సరిగ్గా మెయింటైన్ చేసుకోవాలని అన్నారు.రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని అన్నారు.ఈ మండల వ్యవసాయ అధికారి గుమ్మడి వీరభద్రం,వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రాజేష్,మనస్విని,తదితరులు పాల్గొన్నారు.



# శంభాజీ మహారాజ్ కి విద్యార్థులు పాలాభిషేకం

గణపురం/మార్చి11(జర్నలిస్ట్ వార్త): శంభాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా ఫ్రోబెల్ మోడల్ హై స్కూల్ విద్యార్థినీలు,యాజమాన్య బృందం చావ చిత్రాన్ని చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మంగళవారం బీజేవైఎం కలాశాలాల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్ మాట్లాడుతూ హిందూ హృదయ సామ్రాట్ చత్రపతి మహారాజ్ తనయుడు శంబాజీ మహారాజ్ వర్ధంతి సందర్భంగా ఘనపురం మండల కేంద్రంలోని చత్రపతి శంబాజి మహారాజ్ వర్ధంతి సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించి పాలాభిషేకం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సుంకరి జగన్ రెడ్డి ల్యాదల్ల యాదగిరి గౌడ్ పబ్బ శివ శంకర్ గౌడ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలి-మంత్రి సీతక్క

బోథ్/మార్చి11(జర్నలిస్ట్ వార్త): అభివృద్ధి పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లాలని మంత్రి సీతక్కఅన్నారు. మంగళవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులతో హైదరాబాద్ లోని మంత్రి సీతక్క క్యాంపు కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో సీతక్క మాట్లాడుతూ పార్టీని అన్ని నియోజవర్గాల్లో పటిష్టం చెయ్యాలని, ప్రజా ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లని సూచించారు. ఈ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అని, అన్ని వర్గాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం అన్నారు. అనంతరం మాజీ ఎంపీ సోయం



బాపూరావు మాట్లాడుతూ వచ్చే గ్రామస్థాయి, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు ఇప్పటినుంచే ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. దింతో మంత్రి సీతక్క మాజీ ఎంపీ సోయం బాపూరావు ను అభినందించి పార్టీ గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలని సూచించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దండే విట్టల్, ఖానాపూర్ ఎమ్మెల్లే వెడ్మ బొజ్జు పటేల్, మంచిర్యాల ఎమ్మెల్లే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు , సత్తు మల్లేష్, పార్టీ సీనియర్ నాయకులు వేణుగోపాల్ చారి, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ, మాజీ ఎమ్మెలేలు విట్టల్ రెడ్డి, రేఖ నాయక్, నిర్మల్ ఇంచార్జ్ శ్రీహరి రావు, బోథ్ అసెంబ్లీ ఇంచార్జ్ ఆడే గజేందర్, ఆదిలాబాద్ అసెంబ్లీ ఇంచార్జ్ కంది శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్లేలు , పార్టీ సీనియర్ నాయకులు నియోజవర్గాల ఇంచార్జ్ లు తదితరులు పాల్గొన్నారు.

# యువత కోసం రాజీవ్ యువ వికాసం

**మార్చి 15 నుంచి ఆన్ లైన్ ద్వారాదరఖాస్తుల స్వీకరణ**

**ఏప్రిల్ 6నుంచి దరఖాస్తుల పరిశీలన**

**మీడియా సమావేశంలోకార్యాచరణ ప్రణాళిక వెల్లడించిన**

**ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**



హైదరాబాద్ **మార్చి11(జర్నలిస్ట్ వార్త):** రాజీవ్ యువ వికాసం ద్వారా రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ నిరుద్యోగ యువతీ యువకులకు రూ.6 వేల కోట్లతో ఐదు లక్షల మందికి స్వయం ఉపాధి పథకాలు అందిస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మలు భట్టి విక్రమార్క్ల వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్ వీర వనిత చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం మాట్లాడారు. యువత వికాసం గురించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా పట్టించుకోలేదని, ఇందిరమ్మ రాజ్యంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించి వారి అభ్యున్నతికి దోహదపడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని ఈ సందర్భంగా వివరించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్లను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల నిరుద్యోగ యువతీ యువకులు స్వయం ఉపాధి పథకాలు అందకపోవడంతో ఇబ్బందులు పడ్డారని వివరించారు.ప్రజా సంక్షేమమే ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నందున ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా యువతకు రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఒక్కో లబ్ధిదారుడికి 3 లక్షల చొప్పున సాయం చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెల్లడించారు. 5 లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఈ సంవత్సరం స్వయం ఉపాధి పథకం అందించడానికి ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదల చేస్తామని వెల్లడించారు.

స్వయం ఉపాధి పథకం కొరకు ఆన్ లైన్ లో ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన, లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న స్వయం ఉపాధి పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందచేస్తామని వివరించారు. లబ్ధిదారుల ఎంపికకు సంబంధించి తగిన మార్గదర్శకాలను అధికారులు రూపొందిస్తున్నారని చెప్పారు. సామాజిక స్పృహ కలిగిన ప్రజా ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల యువతకు స్వయం ఉపాధి పథకాలు అందించడం సామాజిక బాధ్యతగా తీసుకున్నదన్నారు.

చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి 540 కోట్లు : వీరవనిత చాకలి ఐలమ్మ యూనివర్సిటీ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం 540 కోట్ల రూపాయలు కేటాయించిందని ఉపముఖ్యమంత్రి వెల్లడించారు. దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా తీర్చిదిద్దడానికి అద్భుతమైన నిర్మాణాలు చేయడానికి ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ డిజైన్ చేసిందని ఈ సందర్భంగా తెలిపారు. యూనివర్సిటీలో ఉన్న హెరిటేజ్ భవనాలను పునరుద్ధరణ చేస్తామన్నారు. యూనివర్సిటీ ప్రధాన ద్వారం మూసి రివర్ను ఆనుకుని ఉందని మూసి పునరుజ్జీవం అయిన తర్వాత యూనివర్సిటీ ప్రధాన ద్వారా అన్ని తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న వారసత్వ కట్టడాల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం 15.5 కోట్లు, నూతన భవన నిర్మాణాలకు తక్షణమే 100 కోట్లు విడుదల చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం వెల్లడించారు. హెరిటేజ్ భవనాలు, పునరుద్ధరణ ప్రణాళికలను అధికారులతో కలిసి డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క స్వయంగా పరిశీలించారు. ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ రామకృష్ణారావు, సమాచార శాఖ కమిషనర్ హరీష్, ఐలమ్మ యూనివర్సిటీ వీసీ సూర్య ధనుజయ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో భూ వివాదం
# రాళ్లతో దాడి

## వివాద ఘటనలో గాయపడిన ఎస్సై
- లాఠీచార్జ్ ప్రయత్నించిన పోలీస్ సిబ్బంది
- పరారైన ఇరు వర్గాల అల్లరి మూకలు



**నర్సంపేట/మార్చి11(జర్నలిస్ట్ వార్త):**
సాధారణంగా రైతు కుటుంబంలో వ్యవసాయం తప్ప విమర్శలకు తావు లేకుండా జీవించేవారు. గతంలో పరిపాలించిన ప్రభుత్వాలు రైతులకు ఉచితాలు ప్రకటించి, సామాన్యులు కొనుగోలు చేసేందుకు భూమి వైపు కన్నెత్తి చూడని విధంగా ధరలు ఆకాశాన్ని అంటే విధంగా పెంచేశారు. దీంతో రైతు రాజుగా తయారయ్యారు. నిరుపేదలు కూలీలుగా మారిపోయారు. ఈ క్రమంలో భూముల పంచాయతీలు రాష్ట్రవ్యాప్తంగా జోరుగా తలెత్తుతున్నాయి. అక్కడక్కడ ఒకరిపై మరొకరు దాడులకు పాల్పడి ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి. దీంతో రైతుల కుటుంబాల్లో భూముల సంగతి ఏమో కానీ, శోకం మాత్రం మిగిలిపోయిందని చెప్పాలి. 10 గజాల స్థలం మొదలుకొని ఎకరాల స్థలం వరకు పంచాయతీలు పెట్టుకుని, ఎంతోమంది లెక్కలేని విధంగా, వ్యవసాయం చేస్తూ భూముల్లో ఉండాల్సిన రైతులు ప్రస్తుతం 100 లో 70 శాతం మంది పోలీస్ స్టేషన్, కోర్టులు, ఇంకా కొంతమంది ప్రగతి భవన్ వెళ్లి నేరుగా ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తున్న సందర్భాలు ఉన్నాయి. ఉన్నవారు ఉన్నందుకు ఏడుస్తున్నారు. లేనివారు లేకపాయే అంటూ ఏడుస్తున్నారు. అన్న చెల్లెంగా భూమి వివాదం చోటు చేసుకున్న కుటుంబాల్లో భూమి పాడుగాను లేకున్నా బాగుండేది ఎలాంటి పంచాయితీలకు తావు ఉండేది కాదు అనుకుంటున్నారు. ఏమాత్రం భూమి లేని వారు కనీసం 10 గుంటల స్థలం ఉన్న కనీసం బియ్యం కొనుక్కు వచ్చే పరిస్థితి లేకుండా, తిండి మందం సంపాదించుకునే వారమంటూ మరి కొన్ని కుటుంబాలు బాధపడుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఒకరిపై మరొకరు దాడికి పాల్పడిన ఘటన వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ పట్టణ కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. 111/1/91/1, 111/1/92/1 సర్వే నంబర్లలోని 4 ఎకరాల భూమి వివాదంగా నెలకొంది. దీంతో ఆ ప్రాంతానికి చెందినవారు ఇరు వర్గాలుగా తయారై రాళ్లు రువ్వుతూ ఒకరిపై మరొకరు దాడికి పాల్పడినారు. ఈ ఘటనలో ఇరు వర్గాల వారికి గాయాలు అవుతున్న ధ్యాస లేకుండా దాడిని కొనసాగిస్తున్నారు. ఇంతలో సమాచారం తెలుసుకున్న నర్సంపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఒకరిపై మరొకరు దాడికి పాల్పడుతున్న క్రమంలో లా అండ్ ఆర్డర్ పరిరక్షణ కోసం పోలీసులు తమ వంతుగా ప్రయత్నం చేశారు. ఈ ఘటనలో భాగంగా ఇరు వర్గాల వారికి నచ్చచెప్పే ప్రయత్నంలో ఎస్సై కాలికి గాయం అయ్యింది. పక్కనే ఉన్న ఇనుప రాడు కాలికి తగలడంతో వారు అక్కడికక్కడే కుప్పకూలి పోయారు. అప్రమత్తమైన పోలీసు సిబ్బంది ఎంత ప్రయత్నించినా దాడి ఆపడం లేదని, పోలీసులు ఉద్రిక్తులైనారు. లాఠీ చార్జ్ చేపట్టే క్రమంలో ఇరువర్గాల అల్లరి మూకలు సంఘటన స్థలం నుంచి పరారయ్యారు. ఇట్టి విషయమై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

### రోజురోజుకు పెరిగిపోతున్న అధికార పార్టీ నాయకుల అరాచకాలు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సమయం నుంచి ఆ పార్టీకి చెందిన నాయకుల ఆగడాలకు రోజురోజుకు పెరిగిపోతున్నాయని నర్సంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. భూ వివాదంలో నెలకొన్న రాళ్ల దాడి సరైంది కాదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కారణంగా అధికారులు వారికి అనుసంధానంగా పనిచేస్తున్నారని విమర్శించారు. అందువల్లే ఇలాంటి తీవ్ర పరిణామాలు నియోజకవర్గ పరిధిలో చోటు చేసుకుంటున్నాయని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం జరిగిన ఘటనలో భాగంగా వరంగల్ జిల్లా కలెక్టర్, వరంగల్ పోలీస్ కమిషనర్, డీసీపీ అధికారులు సమీక్ష నిర్వహించి, ప్రమాదకరంగా తయారైన పరిస్థితులకు పరిష్కారం చూపించాలని కోరారు. గతంలో 10 సంవత్సరాల పాటు బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తూ నర్సంపేట నియోజకవర్గం శాంతికి నిలయంగా ఉండేది అన్నారు. ఇప్పుడు కొంతమంది స్వార్థపూరితమైన రాజకీయాల కారణంగా నియోజకవర్గంలో అశాంతి, అల్లర్లు, అరాచకానికి పాల్పడడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం నర్సంపేట నియోజకవర్గంలో చోటు చేసుకున్న వివాదాస్పద పరిస్థితిని అదుపు చేస్తూ, పరిష్కారం చూపించే విధంగా బాధ్యతలు చేపట్టాలని వారు సూచించారు.

# ప్రభుత్వ పథకాల అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం
### అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్



బోథ్/మార్చి11(జర్నలిస్ట్ వార్త): పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మంగళవారం వారు మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నియోజవర్గానికి 3500 ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చి ఏడాది గడిచిన ఒక్క ఇల్లుకు పునాది పడలేదని ఆయన అన్నారు. ఏ గ్రామంలో ఎవరికి మంజూరు చేశారనేది కూడా తెలియదన్నారు ఆరు గ్యారంటీ అమలుపై శాసనసభలో ఎండగడతామని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర సమస్యలపై ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లి నరేంద్ర మోడీని కలిస్తే రాష్ట్ర వాటా చెల్లించకపోవడం వల్ల అమలు కానీ కేంద్ర పథకాలపై సమీక్షించుకోవాలని సూచించారని ఆయన అన్నారు. గత బడ్జెట్లో కేటాయించిన నిధులను సైతం ఇవ్వకపోవడంతో అనేక పథకాల అసంపూర్తిగా మిగిలిపోయాయని ఆయన అన్నారు. వచ్చే బడ్జెట్లో పథకాల వారిగా నిధులు కేటాయించి అమలు అయ్యేలా చూడాలని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేలా ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆకుల ప్రవీణ్ .జోగు రవి రత్నాకర్ రెడ్డి లాలమున్న. భీమ్సెన్ రెడ్డి ముకుందరావు సతీష్ తదితరులు ఉన్నారు.

## సత్తుపల్లి సబ్ జైలు నుండి రిమాండ్ ఖైదీ పరార్



సత్తుపల్లి/మార్చి 11(జర్నలిస్టు వార్త):సత్తుపల్లి సబ్ జైలు నుంచి రిమాండ్ ఖైది పరారయ్యాడు. సబ్ జైలు సూపరిండెంట్ సోమరాజు ప్రవీణ్ వివరాలు ప్రకారం మంగళవారం అశ్వరావుపేట మండలం పెంద్రా రమేష్ అతని భార్యపై హత్యాయత్నం కేసులో రిమాండ్ ఖైదీ గా వచ్చాడు, ఉదయం గోడ దూకి పరారైన రిమాండ్ ఖైదీ నీ సత్తుపల్లి సబ్ జైలు పోలీసులు 3 గంటలలో పట్టుకొనితరలించారు, పారిపోయిన పెంద్ర రమేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చింతలపూడి మండలం ఎర్రగుంటపల్లి లో పట్టుకున్నట్లు జిల్లా సబ్ జైలు అధికారి జీ వెంకటేశ్వరరావు తెలియజేశారు.

## మట్టివాహనాలు నిలిపేసిన గ్రామస్తులు



**మధిర/మార్చి11(జర్నలిస్ట్ వార్త)**: ఎండపల్లి గుట్ట నుండి రాత్రనక పగలనకా మట్టి తీసుకెళ్తున్న భారీ వాహనాలను రొంపి మల్లారం గ్రామ ప్రజలు మంగళవారం నిలిపివేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు కొంగర రంగయ్య, చావా నరేష్ మాట్లాడుతూ గత కొంతకాలంగా గుట్ట నుండి రాత్రనకా పగలనకా వారి వాహనాలతో మట్టి తలిస్తున్నారని తెలిపారు. వారి వాహనాల వల్ల రోడ్డు మొత్తం గుంటల మయంగా మారిందని, తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, కాలినడకన వెళ్లే రైతులు, ద్విచక్ర వాహనాలు ఆటోలు కార్లు నడపటం సాధ్యం కావట్లేదని, విపరీతమైన దుమ్ముతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కాంట్రాక్టర్లు అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామంలోని రైతాంగం అంతా కలసి పూర్తిగా మట్టి తోవ్వకాలు ఆపివేయాల్సి వస్తుందని ఇట్టి విషయంపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు

# హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు
### - స్థలం కోసం అన్నను హతమార్చిన తమ్ముడు



భూపాలపల్లి/మార్చి11(జర్నలిస్ట్ వార్త):
కాటారం మండలం గంగారం గ్రామంలో ఇంటిస్థలం కోసం సొంత అన్ననే హతమార్చిన నిందితునికి జీవిత ఖైదు శిక్ష ఖరారు అయింది. వివరాల్లోకి వెళితే మారుపాక అశోక్, మారుపాక నాగరాజు అన్నదమ్ములు వీరికి స్వగ్రామంలో ఇంటిస్థలం ఉండగా నిందితుడు అశోక్, అతని అన్న మారుపాక నాగరాజు, వారి తల్లి మారుపాక శంకరమ్మ సమానంగా పంచుకున్నారు. అట్టి స్థలంలో తన వాటాకు వచ్చిన స్థలంలో మృతుడు మారుపాక నాగరాజు చిన్న ఇల్లు నిర్మించుకున్నారు. నిందితుడు మారుపాక అశోక్ త్రాగుడుకు అలవాటుపడి తన వాటాకు వచ్చిన స్థలాన్ని అమ్ముకొని ఖర్చు చేసుకున్నారు. అప్పటి నుండి అశోక్ తన అన్నను కట్టుకున్న ఇంటిలో నిందితునికి వాటా వస్తుందని తన అన్నను ఇబ్బందులకు గురిచేస్తూ, చంపుతానని బెదిరించే వారు. అతను గ్రామం నుండి కుటుంబంతో సహా వెళ్ళిపోయి, వేరే గ్రామంలో బ్రతుకుతున్నారు. 2019 సంవత్సరం మే నెలలో 10వ, తేదీన ఎంపీటీసీ ఎన్నికల్లో భాగంగా ఓటు వేయడానికి తన ఊరు గంగారం వచ్చారు. ఈ క్రమంలో నిందితుడు ఇంటి స్థలం విషయంలో తన అన్నతో గొడవపడి ఖాళీ బీరు బాటిల్ పగులగొట్టి తన అన్న గొంతులో పొడవగా అక్కడికక్కడే ఆయన మృత్యువాత పడ్డారు. మృతుని భార్య మారుపాక సరిత కాటారం పోలీస్ స్టేషన్ లో ధరఖాస్తు ఇవ్వగా అప్పుడు కాటారం ఎస్సైగా ఉన్న హెడ్ కానిస్టేబుల్ మహేందర్ నిందితునిపై హత్య కేసు నమోదు చేశారు. ఆ సమయంలో కాటారం సీఐగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న శివప్రసాద్ నిందితున్ని అరెస్ట్ చేసి, రిమాండ్ తరలించారు. అనంతరం సీఐగా వచ్చిన బి. హతీరామ్ ధర్యాప్తు పూర్తి చేసి, సరియైన సాక్ష్యాదారాలతో కోర్టులో చార్జ్ షీట్ ఫైల్ చేశారు.
కోర్టులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎదులాపురం శ్రీనివాస్ తన వాదనలు వినిపించారు. కోర్ట్ లైజన్ ఆఫీసర్ ఏఎస్సై గాండ్ల వెంకన్న ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్లు కే. రమేష్, కే. వినోద్ లు సాక్షులను సరిమైన సమయంలో కోర్టులో ప్రవేశపెట్టారు. నిందితునిపై నేరం రుజువు అయినందున భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణబాబు నిందితునికి జీవిత ఖైదు, పదివేల రూపాయలు జరిమాన విదిస్తూ తీర్పు ఇచ్చారు. ఇట్టి కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన కాటారం డి.ఎస్.పి రాంమోహన్ రెడ్డి, కాటారం సీఐ నాగార్జున రావు, కాటారం ఎస్సై అభినవ్, అప్పటి దర్యాప్తు అధికారులను భూపాలపల్ల ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు. చిట్ట చివరికి సంవత్సరాల కాలం గడిచినప్పటికీ నిందితుని పట్ల పోలీసులు విధిగా వ్యవహరించి ఆధారాలు కోర్టులో సమయానికి అందజేయడం, నిందితునికి శిక్ష పడడం బాధిత కుటుంబానికి న్యాయం చేశారని పోలీసుల పనితీరు పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆలయ కమిటీకి టీ షర్ట్స్ అందజేత




గణపురం/మార్చి11(జర్నలిస్ట్ వార్త):
గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయంలో మంగళవారం మండల కేంద్రానికి చెందిన ఫ్రొబెల్ మోడల్ హై స్కూల్ యాజమాన్య బృందం ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిలో ప్రతిరోజు పనిచేస్తున్న కమిటీ సభ్యులకి శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామివారి చిత్రపటాన్ని ముద్రించిన టీ షర్ట్ లను ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులకి అందించారు. యాజమాన్య బృందానికి ఆలయ అర్చకులు ముసునూరి నరేష్ ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో యాజమాన్య బృందానికి ఆలయ కమిటీ సభ్యులు బండారు శంకర్ మూల శ్రీనివాస్ గౌడ్ బూర రాజగోపాల్ మాదాసు అర్జున్ మాదాసు మొగిలి పాండవుల భద్రయ్య బటిక స్వామి దెయ్యాల భద్రయ్య ఉన్నారు.


# కిష్టారం అంబేద్కర్ నగర్ వాసుల సమస్యలపై
# రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించాలి
### -పొంగులేటి సుధాకర్ రెడ్డి




సత్తుపల్లి/మార్చి11(జర్నలిస్ట్ వార్త):కిష్టారం అంబేద్కర్ నగర్ వాసుల సమస్యలపై రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించాలని పొంగులేటి సుధాకర్ రెడ్డి
అన్నారు. మంగళవారం కిష్టారం గ్రామంలోని అంబేద్కర్ నగర్ వాసులు సింగరేణి డామేజ్ సైలో బంకర్ కారణంగా తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారాని. నిబంధనలను ఉల్లంఘిస్తూ గ్రామానికి అతి సమీపంలో నిర్మించిన సైలో బంకర్ నుండి వెలువడే దుమ్ము, ధూళి ప్రజల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. చేపట్టిన దీక్ష ఉదృతం చేస్తున్న ప్రభుత్వం ఇప్పటి వరకు ఈ సమస్యపై స్పందించకపోవడం దురదృష్టకరంమని భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, తమిళనాడు-కర్ణాటక రాష్ట్రాల సహ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. గత 15 ఏళ్లుగా సింగరేణిలో నియామకాలు, కాంట్రాక్టలు, నిధుల వినియోగం వంటి అంశాలపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరిపించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ని కోరారు.ఈ సమస్యను ఇప్పటికే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్, దృష్టికి తీసుకెళ్లామని, బాధితుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు బీజేపీ వారి వెంట ఉంటుందనితెలిపినట్లు వివరించారు.
త్వరలోనే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ని సైతం ఆశ్రయిస్తామని ఆయన స్పష్టం చేశారు.జరగనున్న తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో బీజేపీ ఎమ్మెల్యేలు ఈ అంశాన్ని ప్రస్తావించనున్నారని తెలిపారు. ప్రభుత్వం స్పందించకపోతే బాధితుల కోసం పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కిష్టారం ప్రజలు తీవ్ర ఆవేదనతో రైలు పట్టాలపై కూర్చుని బొగ్గు రైళ్లను అడ్డుకునే స్థాయికి వెళ్లినా, రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం విడ్డూరమన్నారు. తక్షణమే యుద్ధప్రాతిపదికన పునరావాసం కల్పించి, ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేయాలని పొంగులేటి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే పరిష్కరించాలని కోరారు.

# ప్రథమ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి

**-ఆలయ అభివృద్ధి దాతలు సహకరించాలి -వ్యవస్థాపకులు రామగిరి సోమలింగం ఆచార్య, సోమలక్ష్మి**








**ధర్మసాగర్/ మార్చి11(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని రాయగూడెంలో నెలకొల్పిన శ్రీ సోమలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 13న జరుగు ప్రథమ బ్రహ్మోత్సవాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు విజయవంతం చేయాలని వ్యవస్థాపకులు రామగిరి సోమలింగం ఆచార్య, సోమలక్ష్మి దంపతులు తెలిపారు. మంగళవారం వారు తెలిపిన వివరాలు ప్రకారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని రాయగూడెంలో నెలకొల్పిన సోమ లింగేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 13 తారీకు గురువారం రోజున స్వామి పూజ రుద్రాభిషేకం పాలాభిషేకం రుద్ర హెూమ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద దేవాలయంగా నిర్మాణం



చేయడం జరిగిందని భక్తులు సహాయ సహకారాలు అందించి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# మనిషి జీవితానికి ఓదార్పునిస్తుంది భగవద్గీత





సత్తుపల్లి/మార్చి11(జర్నలిస్ట్ వార్త): మనిషి జీవితానికి ఓదార్పునిస్తుంది భగవద్గీతా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రఘు,సత్తుపల్లి మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్ రాజేశ్వరరావు, ఇస్కాన్ ప్రతినిధి నరసింహా పూజా అన్నారు. మంగళవారం వ్యాల్యూ ఆఫ్ ఎడ్యుకేషన్" అనే అంశంపై పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వశాంతి స్కూల్ నుంచి 80 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారని తెలిపారు.వారిలో లోహిత శ్రీ (7వ తరగతి) జిల్లా స్థాయిలో 3వ స్థానం , సోహెల్ పాషా( 8వ, తరగతి), శ్రీ వర్షిని( 9వ తరగతి) పాఠశాల స్థాయిలో ప్రథమ స్థానం సాధించారని తెలిపారు.

# బాధిత కుటుంబాలకు 30వేల ఆర్థిక సాయం

**-గ్రామస్తులకు ఎల్లవేళలా అండగా ఉంటా : నారపోగు వెంకట్.**



**తల్లాడ/మార్చి11(జర్నలిస్ట్ వార్త):** అట్టడుగు వర్గాల వారికి, అనారోగ్యంగా ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలకు సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నేత నారపోగు వెంకట్ మరోసారి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. మంగళవారం తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన బాధిత కుటుంబాలకు మాజీ సర్పంచ్ వెంకట్ 30 వేల ఆర్థిక సాయం అందించారు. అనారోగ్యంతో బాధపడుతున్న వంకాయల పుల్లయ్యకు 10వేలు, పగిడిపల్లి చిన్న జేమ్స్ 10వేలు, గొల్లమందల ఏసోబు మనవడుకు 5వేలు, ఇస్నపల్లి బుక్కయ్యకు 5వేలు చొప్పున అందించారు. గ్రామస్తులందరితో కలిసి ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరిస్తూ బాగోగులు తెలుసుకొని వారికి ఆర్థిక సాయం అందించారు. గ్రామం మాజీ సర్పంచిగా గ్రామస్తులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. తాను హైదరాబాదులో ఉంటున్నప్పటికీ గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తూ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల వారిని ఆదుకుంటున్నట్లు తెలిపారు. నగదును అందించిన వెంకట్ కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్యాతంపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం



ధర్మసాగర్/మార్చి11(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని క్యాతంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో కేతన్ పల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని వైభవంగా మంగళవారం జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారిగా సి. హెచ్. అశ్విని,యం. రక్షిత,పాఠశాలల హెడ్మాస్టర్ గా కే. సంతోష్.పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కే. అనుపాల్ ,పాటశాల పిఇటి గా కే. ధనవంశి .. మొదలైన.. విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆధ్యక్షులుగాపాఠశాల ప్రధానోపాధ్యాయులు బండ రమేష్ ధర్మసాగర్ మండల విద్యాశాఖాధికారి డాక్టర్ బి. రాంధన్ ముఖ్య అతిథిగా, ప్రత్యేక ఆహ్వానితులుగా పెద్ద పెండ్యాల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ బి. రాజేందర్ కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ మల్లారెడ్డి తాటికాయల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర రెడ్డి జానకి పురం ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి కేశవనగర్ ప్రధానోపాధ్యాయులు హిమబిందు క్యాతంపల్లి పాఠశాల ఉపాధ్యాయులు. ఆత్మకూరి రామకృష్ణ, బి. కిషన్, ఇన్నారెడ్డి, కేశవరెడ్డి, మాధవి, సంపత్ ,సి ఆర్పి రణూప విద్యార్థులు తదిత పాల్గొన్నారు.


# అధికారులు విధిగా పీహెచ్సీ సబ్ సెంటర్లను విజిట్ చేయాలి

**-వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్**



భూపాలపల్లి/మార్చి11(జర్నలిస్ట్ వార్త): అధికారులు విధిగా పీహెచ్సీ సబ్ సెంటర్లను విజిట్ చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో నిర్వహించిన రివ్యూ మీటింగ్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మధుసూదన్ మాట్లాడుతూ పిఓలు విధిగా పీహెచ్సీ సబ్ సెంటర్లను విజిట్ చేయాలి అన్నారు, మెడికల్ క్యాంపులు కండక్ట్ చేసి ట్రీట్మెంట్ అందించాలన్నారు. జ్వరముతో బాధపడు వారి రక్త నమూనాలను సేకరించి, మలేరియా పరీక్ష చేయాలని సూచించారు. వడ దెబ్బ బారిన పడకుండా ఉండడానికి తగు జాగ్రత్తలు సూచనలు అందజేశారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు నిర్దేశించి నటువంటి తేదీలలో ప్రైవేట్ ఆసుపత్రుల తనిఖీలు నిర్వహించాలన్నారు. సరస్వతి పుష్పరాలకు మెడికల్ క్యాంపుల ఆక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. టిబి వ్యాధిగ్రస్తులను గుర్తించి తగు ట్రీట్మెంట్ అందించాలన్నారు.ఎన్ సి డి క్యాంపులు నిర్వహించాలని, అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ల యొక్క పనితీరును క్రమం తప్పకుండా తనిఖీ చేయాలన్నారు ఈ కార్యక్రమములో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి రాథోడ్, పి ఓ లు శ్రీదేవి, ఉమాదేవి, ప్రమోద్ కుమార్, డెమో శ్రీదేవి, సూపర్వైజర్లు, సపోర్టింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# షార్ట్ ఫిలిం ప్రోమో విడుదల



పర్వతగిరి/మార్చి11(జర్నలిస్ట్ వార్త) మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన గుర్రం కృష్ణ స్వయంగా నిర్మించి, దర్శకత్వం వహించిన అన్నయ్య నా ? కన్నయ్య నా ? షార్ట్ ఫిలిం ప్రోమోను మంగళవారం విడుదల చేశారు. కన్నా క్రియేషన్స్ పేరుతో నిర్వహిస్తున్న యూట్యూబ్ ఛానల్ లో ఈ చిత్రం విడుదల చేయనున్నట్టు కృష్ణ తెలిపారు. ఆడపిల్లలు పుట్టగానే కొందరు చంపేస్తున్నారు. అమ్ముకుంటున్నారు దీనిని నిరోధించే ప్రయత్నంలో భాగంగానే షార్ట్ ఫిలిం నిర్మించినట్టు తెలిపారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిర ఇల్లు కట్టిస్తాం

**-ఎమ్మెల్యే రాగమయి దయానంద్**

కల్లూరు/మార్చి11(జర్నలిస్ట్ వార్త): అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిర ఇల్లు కట్టిస్తాంమని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. మంగళవారం మండల పరిధి తూర్పు లోకవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని నూతన ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.మండలం లో పైలెట్ ప్రాజెక్ట్ గా తూర్పు లోకారం ఎంపిక చేయగా, 57 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. మండలంలో అత్యంత వెనుకబడిన గ్రామపంచాయతీ తూర్పు లోకారం అని గ్రామాన్ని అభివృద్ధి పరచడం కోసమే ప్రాజెక్టుగా ఎంపిక చేశామని, 10 సంవత్సరాలు నిరీక్షణ తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం లో పేద ఇంటి కళ నెరవేరుస్తున్న ముఖ్య రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి ,జిల్లా మంత్రులు పొంగులేటి కి, తుమ్మల కి గ్రామ ప్రజలందరి తరుపున ధన్యవాదములు తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు



వున్నా సరే ఒక్కక్కటి గా ఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. 200 యూనిట్లు ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలు కు గ్యాస్ పథకం, రైతన్న పంటకు బోనస్, రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ భరోసా, ఇందిరమ్మ ఇల్లు అన్ని హామీలు నెరవేస్తున్నామని తెలిపారు. అర్హత గల ప్రజలు అందరికి కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయి అన్నారు. తెలంగాణ రాష్ట్ర%శీ% లో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని అన్నారు. ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు దీటుగా సమాధానం చెప్పాలని, రానున్న సంస్థాగత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని అన్నారు. మొదటి విడతలో ఇండ్లు మంజూరు కానీ వారు ఎవరు అధైర్య పడద్దని రెండో విడత మూడో విడతలో అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఆర్డీవో రాజేంద్ర గౌడ్ ,తాసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, విద్యుత్ ఎస్సీ,ఎన్ ఎస్ పి డి ఈ ఈ రత్నాకర్, ఐసిడిఎస్ సిపిడిఓ నిర్మల జ్యోతి, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, స్పెషల్ ఆఫీసర్ ఏసి డిపిఓ రత్తమ్మ, హౌసింగ్ ఏఈ మహమ్మద్ అతార్,మండల నాయకులు ఏనుగురు సత్యంబాబు,ఆళ్ళకుంట నరసింహారావు,పాపబత్తిని నగేష్, నోటీ కృష్ణారెడ్డి,మట్ట రామకృష్ణ, బుక్యా శివకుమార్ నాయక్,నల్లగట్ల కిషోర్,చందు నాయక్,కె వి ఆర్,దేవరపల్లి వెంకటేశ్వరావు,గుగులోత్ ప్రసాద్,నల్లగట్ల పుల్లయ్య,ఏనుముల రాము,రాళ్లబంజర కృష్ణ,తోట సుబ్బారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు,అర్వేపల్లి కృష్ణ కిషోర్,తూర్పు లోకారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మహిళలు తరితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ద్వారానే ఉద్యోగాలు భర్తీ చేయాలి

**- మూడవ రోజుకు చేరుకున్న రిలే నిరాహార దీక్షలు**

**ధర్మసాగర్/మార్చి11 (జర్నలిస్ట్ వార్త):** ఎస్సీ వర్గీకరణ ద్వారానే ఉద్యోగాలు భర్తీ చేయాలని టీజీ,ఎస్,పి,ఎస్ సి, ప్రకటనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ అన్నారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ ఆధ్వర్యంలో మంగళవారం నాటికి దీక్షలు మూడవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించకుండా గ్రూప్ 1 , 2 , 3 హెచ్ డబ్ల్యుఓ, ఎక్సటెన్షన్ ఆఫీసర్ జాబ్స్, ఫలితాల విడుదల చేస్తామని టిజిఎస్పిఎస్సి ప్రకటించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదిక ఆధారంగా వర్గీకరణకు చట్టబద్ధత



కల్పించకుండ ప్రభుత్వ ఉద్యోగ నియామకాలను విడుదల చేస్తూ, మాదిగలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు1 సుప్రీంకోర్టు ఎస్సీల వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చిన రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా వర్గీకరణ చేస్తామని చెప్పారు. అవసరమైతే ఇది వరకు ఇచ్చిన నియామకాల ఫలితాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని అన్నారు. ప్రత్యేకమైన ఆర్డినెన్సు తీసుకు వచ్చి, మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పినారు. ఇప్పుడు వర్గీకరణ అమలు చేయకుండా గ్రూప్ 1 , 2 , 3 హెచ్ డబ్లుఓ, ఎక్సటెన్షన్ ఆఫీసర్ జాబ్స్ ఫలితాల విడుదల చేయడం మాదిగలను మోసం చేయడమేనని అన్నారు. ఉద్యోగ నియమాకాలు వర్గీకరణ అమలు చేశాకే వర్గీకరణతో కూడిన ప్రభుత్వ నియామకాలు చేపట్టాలని కోరారు. ఇట్టి విషయమై ముఖ్యమంత్రి పునరలోచించుకోవాలని, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండాలని, తన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పుట్ట ప్రశాంత్ మాదిగ, ఎల్కుర్తి మాజీ సర్పంచ్ మాదాసి యాదగిరి , మాదిగ, ఎంపీటీసీ ధర్మసాగర్ జాలిగాపు సారయ్య, వికలాంగుల మండల అధ్యక్షులు మాచర్ల బాబు, మండల ప్రధాన కార్యదర్శి చిలుక రాజు, కొలిపాక సుమన్ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు, కొట్టే భాస్కర్, పులిపాక శ్రావణ్, నక్క ప్రవీణ్, గంగారపు బిక్షపతి, పోలమారు శౌరి, మాచర్ల బాబు, మారపాక విజయ్ కుమార్, నక్క శ్రీధర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్ని మోసం చేయడం అంత సులభమా?



- దొడ్డు బియ్యం పాలిష్ చేసి అమ్ముతున్నారు
- రేషన్స్ షాపుల్లోనే దొడ్డు బియ్యం స్టాక్ లేవు
- విక్రయిస్తున్న ముఠాకు ఎక్కడినుంచి వచ్చాయి
- ఆటోను పట్టుకొని పోలీసులకు అప్పగించిన గ్రామస్తులు
- చోద్యం చూస్తున్న సివిల్ సప్లై అధికారులు

**పర్వతగిరి/మార్చి11(జర్నలిస్ట్ వార్త):** సన్న బియ్యం పేరుతో పాలిష్ బియ్యం విక్రయిస్తూ ప్రజల్ని మోసం చేయాలని చూసిన ముఠా గుట్టు రట్టయింది. మంగళవారం పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామంలో బియ్యం విక్రయిస్తున్న వారిపై అనుమానం వచ్చిన గ్రామస్తులు వారిని పోలీసులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే దొడ్డు బియ్యం పాలిష్ వేసి సన్న బియ్యం పేరా ప్రజలకు తక్కువ ధరకు విక్రయిస్తూ మోసం చేయ సాగారు. దీంతో 6 వేల రూపాయలకు విక్రయించాల్సిన సన్న బియ్యం 4 వేల రూపాయలకే అమ్ముతున్నారని ప్రజలు ఎగబడి కొనుక్కున్నారు. తీరా వంటగదికి వెళ్లి బస్తా తెరిచి చూస్తే అసలు రంగు బయటపడింది. కొరుగోలు చేయడానికి ముందు శాంపిల్ బస్తా నుంచి చూపించిన బియ్యం నిజంగా సన్నబియ్యమే కావడంతో ప్రజలు మోసపోయి కొనుక్కున్నారు. సన్న బియ్యం స్థానంలో పాలిష్ వేసిన బియ్యం వలె కనిపిస్తున్నాయి. నిజానికి సన్నబియ్యమేనా అంటూ ఒకరితో మరొకరు చర్చించుకున్నారు. విక్రయించే వారి వద్దకు నేరుగా వెళ్లి స్థానికులు ప్రశ్నించేందుకు సాహసించారు. స్థానికులు విచారిస్తే ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన వారిగా చెబుతున్నారు. అమ్ముతున్న బియ్యం సన్న బియ్యమేనా అంటూ ఆరా తీయగా ముక్క బియ్యం కొనుగోలు చేసి, పాలిష్ చేయించి అమ్ముతున్నామని స్థానికులకు వివరించారు. దీంతో అప్రమత్తమైన స్థానికులు వారితో వాదించి, అనుమానం వచ్చిన తనిఖీలు వారిని స్థానిక పోలీస్ స్టేషన్ తరలించి, పోలీసులకు అప్పగించారు. గ్రామాల్లో సంచరించి ఏ సందర్భంలోనైనా ప్రజల్ని ఈజీగా మోసం చేయవచ్చు అన్న చందంగా పరిస్థితులు తయారయ్యాయి. అందుకే నిదర్శనంగా వేరే రాష్ట్రం నుంచి వచ్చి ముక్కిపోయిన బియ్యం పాలిష్ వేసి తక్కువ ధరకే సన్న బియ్యం విక్రయిస్తున్నామని చెప్పి మోసం చేస్తుంటే ఎవరు పట్టించుకున్న పరిస్థితి లేకపోయింది. అదృష్టవశాత్తు ప్రజలే సాహసించి వారిని పోలీసులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పరిధిలోని చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు గతంలోనూ తమకు ఇలాంటి పరిస్థితి ఎదురైందని పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి మొరపెట్టుకుంటున్నారు. మోసపూరిత ముఠా సభ్యులను అదుపులోకి తీసుకున్న ఎస్సై ప్రవీణ్ మాట్లాడుతూ సన్న బియ్యం పేరుతో దొడ్డు బియ్యం పాలిష్ చేసి అమ్ముతున్నారని గుర్తించిన గ్రామస్తులు బియ్యం లోడుతో ఉన్న ఆటోను పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి అప్పగించినట్లు తెలిపారు. ఇట్టి విషయమై దర్యాప్తు చేస్తామని వివరించారు.

## రేషన్ షాపుల్లోనే బియ్యం స్టాక్ లేదు

సాధారణంగా ప్రతి నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ సరఫరా చేయాలి. అలాంటిది పర్వతగిరి మండల పరిధిలో ప్రస్తుతం బియ్యం స్టాక్ లేకపోవడంతో ప్రజలు రేషన్ షాపులో వద్దకు ప్రదక్షిణలు చేస్తున్న సంగతి ప్రజలకు తెలిసిందే. అలాంటప్పుడు విక్రయదారులకు దొడ్డు బియ్యం ఎక్కడినుంచి లభిస్తున్నాయి. ఎవరి స్వార్థం వల్ల ప్రజలకు అందించాల్సిన రేషన్ ఇలాంటి విక్రయదారుల చేతుల్లోకి వెళ్ళిందని పలు అనుమానాలు తలెత్తుతున్నాయి.

## మిల్లులపై వ్యక్తమవుతున్న అనుమానాలు

సన్న బియ్యం స్థానంలో పాలిష్ వేసి దొడ్డు బియ్యం అమ్మేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయంటే ప్రజలకు పంపిణీ చేయాల్సిన రేషన్ బియ్యం మొత్తం మిల్లులలో ఉన్నాయని ప్రచారం జరుగుతోంది. పాలిష్ వేయాలంటే ఒక్క మిల్లులలో మాత్రమే సాధ్యమవుతుంది. మరెక్కడ పాలిష్ చేయడానికి అవకాశం లేదు. కొంతమంది రేషన్ బియ్యం తినలేని వారి వద్ద 9 నుంచి 10 రూపాయలకు కిలో చొప్పున రేషన్ బియ్యం కొనుగోలు చేస్తున్నారు. అలా చేసిన బియ్యం నేరుగా మిల్లుకు చేర్చుకుని అక్కడ పాలిష్ వేసి మార్కెట్లోకి తోసేస్తున్నారు. సన్నబియ్యం అనుకొని అనేకమంది కొనుగోలు చేసి మోసపోతున్నారన్న వాస్తవం ఆలస్యంగా వెలుగు చూస్తోంది. గ్రామాల్లో రేషన్ బియ్యం కొనుగోలు చేసేది మరెవరో కాదు.. స్థానికంగా ఉన్న మిల్లులకు చెందిన వారే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటు గ్రామాల్లో సన్న బియ్యం పేరుతో పాలిష్ బియ్యం అమ్మకాలు చేస్తూ, అటు మళ్లీ ప్రభుత్వానికి 23 రూపాయల చొప్పున బదిలీ చేస్తూ, ఒక్క కిలోపై 13 రూపాయల లాభంతో క్వింటాల కొలది విక్రయాలు చేస్తున్నారని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల ప్రభావం ప్రజలపై పడుతున్నప్పుడు బాధ్యత గల సివిల్ సప్లై అధికారులు పట్టింపు లేని విధంగా వ్యవహరిస్తున్నారు. కేవలం కార్యాలయానికి మాత్రమే పరిమితం కాకుండా తమ విధులు మిల్లుల వద్ద ప్రదర్శించి పాలిష్ సంగతి ఏంటో బట్ట బయలు చేయాల్సిన బాధ్యత వారిపై ఉందని పలువురు భావిస్తున్నారు.

# సత్తుపల్లి పోలీస్ కానిస్టేబుల్ పై అంతరాష్ట్ర దొంగ కత్తితో దాడి







**సత్తుపల్లి/మార్చి11(జర్నలిస్ట్ వార్త):** సత్తుపల్లి పోలీస్ కానిస్టేబుల్ పై అంతర్ రాష్ట్ర దొంగ కత్తితో దాడి చేసిన ఘటన చోటు చేసుకుంది. మంగళవారం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో ఐడిపార్టీ కానిస్టేబుల్ పని చేస్తున్న నరేష్ విధి నిర్వహణలో భాగంగా బస్టాండ్ వద్ద ఉన్నారు. ఈ క్రమంలో ఏలూరు జిల్లా చాట్రాయి మండలానికి చెందిన తిరువీధుల సురేందర్ (25) అనుమానాస్పదంగా తిరుగుతున్నారు. అతన్ని గమనించిన కానిస్టేబుల్ నరేష్ ఆ యువకుడిని దొంగగా గుర్తించారు. ఆ యువకున్ని కానిస్టేబుల్ పట్టుకోవడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో దొంగ తన వాహనంతో పారిపోతుండగా కానిస్టేబుల్ నరేష్ వెంబడించి అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఐడి పార్టీ కానిస్టేబుల్ నరేష్ పై కత్తితో దాడి చేసి నిందితుడు పరారయ్యాడు. కానిస్టేబుల్ నరేష్ నీ గుర్తించిన స్థానికులు సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కానిస్టేబుల్ కు నాలుగు చోట్ల తీవ్ర గాయాలయ్యాయి స్థానిక పోలీసులు కానిస్టేబుల్ ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు. ఈ సంఘటనపై పట్టణ సీఐ టీ కిరణ్ సత్తుపల్లి ఎస్సై ఏ రఘు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

### - జిడబ్ల్యూఎంసి మాజీ కార్పొరేటర్ బోడ డిన్నా



**పర్వతగిరి/మార్చి11(జర్నలిస్ట్ వార్త):** విద్యార్థులు కష్టపడి చదివి ఆత్మవిశ్వాసంతో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని జిడబ్ల్యూఎంసి మాజీ కార్పొరేటర్, ఎడ్యుకేట్ ఏ జనరేషన్ ఆర్గనైజేషన్ ఇన్చార్జి బోడ డిన్నా అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్వేరోస్ నాయకులు గారే జయరాజ్ పదవతరగతి విద్యార్థినులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతిభకు పేదరికం ఎప్పుడూ అడ్డుకాదన్నారు. అమ్మాయిలు ఆత్మవిశ్వాసంతో జీవితంలో ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. పర్వతగిరి మండల విద్యాశాఖాధికారి గాయపు లింగారెడ్డి, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేష్ బాబు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల సమయం సమీపిస్తునందున ఆందోళనకు, ఒత్తిడికి గురి కావద్దని, ప్రణాళిక ప్రకారం చదువుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే మంచి మార్కులు సాధించవచ్చని పేర్కొన్నారు. కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ నాజియ సల్మా మాట్లాడుతూ మంచి ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని పదవతరగతి విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో స్వేరోస్ వరంగల్ జిల్లా కార్యదర్శి కందికట్ల ప్రవీణ్, వరంగల్ జిల్లా నాయకులు తేజస్విని, జోనల్ నాయకులు యకయ్య, బానోత్ రమేష్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి ధర్నాను జయప్రదం చేయండి

**పర్వతగిరి/మార్చి11( జర్నలిస్ట్ వార్త):** రైతాంగ సమస్యలపై సకల వర్గాల ప్రజలు ఈనెల 13న ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన ధర్నా జయప్రదం చేయాలని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్ కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగ సమస్యలను ఉద్దేశపూర్వకంగా నిరీక్షణ చేస్తూ, కార్పొరేట్ శక్తులకు పెద్దపీట వేస్తుందన్నారు. ఉదాహరణకు నేడు మిర్చి పసుపు, రైతుల దిన వ్యవస్థ స్పష్టంగా తెలియజేస్తున్నదని పేర్కొన్నారు. రైతాంగ సమస్యలపై ఉద్యమిస్తున్న పంజాబ్ రైతాంగంపై నిర్బంధం చేస్తూ, రైతు సంఘం నాయకులను అరెస్టు చేసి జైల్లో పెట్టిందని చెప్పారు. పంజాబ్ రైతాంగం మొత్తం ఆందోళన చేయడంతో వారందరినీ అరెస్టు చేయడం జరిగిందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగ సంబంధించిన నల్ల చట్టాలను పూర్తిగా అమలు చేయబోతున్నారని అన్నారు. రైతులు చేస్తున్న ఉద్యమాన్ని అరెస్టులతో ఆపలేరని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా నల్ల చట్టాలను వెనక్కి తీసుకొని, రైతు సంఘం నాయకులపై పెట్టిన కేసులు వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. దేశానికి అన్నం పెట్టే రైతులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉన్నదని గుర్తు చేశారు. రైతులు కన్నెర్ర చేస్తే ప్రభుత్వాలు కూలిపోతాయని సూచన చేశారు. ఈ దేశాన్ని కాపాడే రైతన్నను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, రైతులకు ఇచ్చిన మాట ప్రకారం నల్ల చట్టాలను వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈనెల మార్చి13వ, తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద ఎస్కే ఆధ్వర్యంలో మహాధర్నాకు రైతులు, మేధావులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి



**వర్ధన్నపేట/మార్చి11(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మహాజననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో మంగళవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎర్ర సంతోష్ మాదిగ అధ్యక్షతన చేపట్టిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ, మాస్ రాష్ట్ర అధ్యక్షులు జన్ను రాములు మాదిగలు హాజరై దీక్షలు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేపటి నుండి జరుగు అసెంబ్లీ సమావేశాల్లో వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి జస్టిస్ షమీమ్ అక్తర్ ఇచ్చిన నివేదికలో ప్రకారం 15 లక్షలు ఉన్న మాలలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించినప్పుడు 32 లక్షల పైగా ఉన్న మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ జనాభా తామాషా వర్గీకరణ చేయాలని వర్గీకరణ బిల్లు పెట్టేంత వరకు ఉద్యోగ ఫలితాలను విడుదల చేయకూడదని డిమాండ్ చేస్తూ, వర్గీకరణ బిల్లు పెట్టేంతవరకు దీక్షలను కొనసాగిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ మాదిగ, ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు గోలి సుధాకర్ మాదిగ, ఎంఎస్పి వర్ధన్నపేట మండల అధ్యక్షులు ముత్యాల మల్లేష్ మాదిగ, ఎంఎస్పి మండల అధికార ప్రతినిధి బిర్రు బిక్షపతి, ఎమ్మార్పీఎస్ యువసేన మండల అధ్యక్షులు మైదం రంజిత్ మాదిగ, జంగిల్ భాస్కర్ మాదిగ మాసాని సుధాకర్ మాదిగ, మాసాని రవీందర్ మాదిగ, జనగామ చంద్రమౌళి మాదిగ, ముత్యాల నరేందర్ మాదిగ, డెక్క దేవేందర్ మాదిగ గోలి రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ







**వర్ధన్నపేట/మార్చి11(జర్నలిస్ట్ వార్త):** వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం లయన్స్ క్లబ్ వారు పరీక్ష మెటీరియల్ పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ సెక్రటరీ వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మంచి మార్పులు సాధించాలని కోరారు. భవిష్యత్తులో పదవ తరగతి మొదటి మెట్టుగా భావించాల్సిన అవసరం ఉందని విద్యార్థులకు గుర్తు చేశారు. ఎంత ఎక్కువ మార్పులు సాధిస్తే అంత భవిష్యత్తు పొందుకోవచ్చని తెలిపారు. మార్చి 21న ప్రారంభం కానున్న పరీక్షల్లో ప్రతి ఒక్క విద్యార్థి తమ ప్రతిభను కనబరిచి ఉత్తమ ఫలితాలను సాధించుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఫ్యాడ్స్, పెన్నులు అందజేశారు. వారి వెంట వరంగల్ లైన్స్ క్లబ్ స్పోర్ట్స్ వింగ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# అతను లేకపోతే భారత్ గేమ్ మరోలా ఉండేది: అశ్విన్





12 సంవత్సరాల కలను సాకారం చేస్తూ.. ఈ ఏడాది జరిగిన ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీని భారత్ జట్టు అందుకుంది. టోర్నమెంట్ మొత్తంలో అత్యద్భుత ప్రదర్శన కనబరుస్తూ.. ఛాంపియన్‌గా నిలిచింది. ఈ విజయంలో జట్టులో ఉన్న ప్రతీ ఆటగాడు కీలక పాత్ర పోషించాడు. అయితే టీం ఇండియా మాజీ స్పిన్నర్ అశ్విన్ మాత్రం ఓ ఆటగాడిపై ప్రశంసల వర్షం కురిపించారు. ఆ ఆటగాడు లేకుంటే భారత్ పరిస్థితి మరోలా ఉండేదని ఆయన అభిప్రాయపడ్డారు. అతను మరెవరో కాదు.. యువ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి.
'ఈ సిరీస్‌లో వరుణ్ ఆడిన మ్యాచ్‌లు తక్కువే అయినా.. ప్రభావం మాత్రం గట్టిగా చూపించాడు. అతను లేకపోతే.. భారత్ పరిస్థితి మరోలా ఉండేది. నేను జడ్జినైతే.. ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును వరుణ్‌కే ఇచ్చేవాడిని" అని అశ్విన్ పేర్కొన్నారు. ఇక న్యూజిలాండ్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో వరుణ్ ఐదు వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత ఆసీస్‌తో జరిగిన సెమీస్‌లోనూ అతను అద్భుతంగా బౌలింగ్ చేశాడు. ఇక న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో రెండు వికెట్లు తీసి.. జట్టు విజయంలో తన వొంతు సహాయం అందించాడు.

# దుబాయ్ నుంచి సైలెంట్‌గా ఇళ్లకు..
# నో సెలబ్రేషన్స్..





చాంపియన్స్ ట్రోఫీ-2025 సంబురాలు ముగియడంతో దుబాయ్‌ను వీడారు భారత ఆటగాళ్లు. అక్కడి నుంచి స్వదేశానికి పయనమై.. నేరుగా ఇళ్లకు వెళ్లిపోయారు. కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు శ్రేయస్ అయ్యర్, హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ తదితరులు ఎయిర్‌పోర్ట్‌లో హల్‌చల్ చేసిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ఇది అభిమానులు హర్ట్ చేస్తోంది. కప్పు గెలవడం డబుల్ హ్యాపీనెస్ పంచినా.. స్వదేశంలో బస్ పరేట్, ఇతర సెలబ్రేషన్స్ ఏవీ లేకుండా సైలెంట్‌గా ఎవరి ఇళ్లకు వాళ్లు వెళ్లిపోవడం ఏంటని అంతా షాక్ అవుతున్నారు.గతేడాది భారత జట్టు టీ20 ప్రపంచ కప్-2024ను ఒడిసిపట్టింది. ఫైనల్‌లో సౌతాఫ్రికాను ఓడించి జగజ్జేతగా అవతరించింది. దీంతో స్వదేశంలో టీమిండియాకు గ్రాండ్ వెల్‌కమ్ లభించింది. ట్రోఫీతో తొలుత ప్రధాని మోడీని కలసిన రోహిత్ అండ్ కో ఆ తర్వాత ముంబైలో నిర్వహించిన బస్ పరేడ్‌లో పాల్గొని అభిమానుల్లో మరింత జోష్ నింపారు. అనంతరం వాంఖడే స్టేడియంలో డ్యాన్సులు చేస్తూ భారీగా సెలబ్రేట్ చేసుకున్నారు. కానీ ఈసారి చాంపియన్స్ ట్రోఫీ సొంతమైనా.. దుబాయ్ నుంచి అందరూ తమ ఇళ్లకు వెళ్లిపోయారు. దీంతో బీసీసీఐదే తప్పు అని.. బోర్డు ఏర్పాట్లు చేయకపోవడం వల్లే ఇలా జరిగిందనే విమర్శలు వస్తున్నాయి. అయితే ఇందులో బోర్డు మిస్టేక్ ఏమీ లేదని తెలుస్తోంది. ఎక్కువ సమయం లేకపోవడం వల్లే సెలబ్రేషన్స్ నిర్వహించొద్దని బీసీసీఐ డిసైడ్ అయిందని సమాచారం.
స్వదేశంలో భారీగా సెలబ్రేషన్స్ నిర్వహించాలని.. అభిమానులతో కప్పు సంబురాలు జరుపుకోవాలని బీసీసీఐ తొలుత భావించిందట. అయితే ఐపీఎల్-2025 మొదలవడానికి అట్టే సమయం లేదు. కొత్త సీజన్‌కు ఇంకో వారం కంటే ఎక్కువ టైమ్ లేదు. ఆల్రెడీ అన్ని ఫ్రాంచైజీలు ప్రాక్టీస్ సెషన్స్ స్టార్ట్ చేసేశాయి. దీంతో నిన్న మొన్నటి వరకు వరుస మ్యాచులు, ఒత్తిడితో అలసిపోయిన భారత స్టార్లకు తగినంత రెస్ట్ అవసరమని బోర్డు పెద్దలు అనుకున్నారట. విరామం తర్వాత ఆయా ఫ్రాంచైజీల్లో జాయిన్ అయి.. తిరిగి క్యాష్ రిచ్ లీగ్ ఆరంభానికి వాళ్లు ఫిట్‌గా, ఎనర్జిటిక్‌గా ఉండాలనే ఉద్దేశంతోనే సంబురాలకు దూరంగా ఉండాలని నిర్ణయించారట.

# ఆడుకుందాం రండి...

## ఎమ్మెల్యేలను క్రీడా పోటీలకు ఆహ్వానించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

## ఈ నెల 18, 19, 20 తేదీల్లో ఎమ్మెల్యేలకు పోటీలు

## విజేతలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా బహుమతుల ప్రదానం

రండి... క్రీడా పోటీల్లో పాల్గొనండి అంటూ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఎమ్మెల్యేలను ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. నిత్యం ప్రజాసేవలో తలమునకలయ్యే రాజకీయ నేతలకు ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించేందుకు క్రీడా, సాంస్కృతిక పోటీలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ పోటీలు మార్చి 18 నుంచి 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాలు ప్రజాప్రతినిధులకు రిలీఫ్ కలిగించడంలో ఎంతో సహాయపడతాయని, అందుకే ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ఎమ్మెల్యేలందరినీ కోరానని అయ్యన్న పాత్రుడు వెల్లడించారు. క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించానని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని వివరించారు.



# భారత్‌లో ఏఐ నిపుణులకు భారీ కొరత

న్యూఢిల్లీ: ప్రపంచ కృత్రిమ మేధ (ఏఐ) నిపుణుల హబ్‌గా ఎదిగేందుకు భారత్ సిద్ధంగా ఉందని బెయిన్ అండ్ కంపెనీ తాజా నివేదిక పేర్కొంది. కానీ, దేశంలో ఏఐ నిపుణుల కొరత పెరుగుతోందని, ఈ రంగంలో భారత పురోగతికి ఇది అవరోధంగా మారవచ్చని అభిప్రాయపడింది. 2027 నాటికి భారత ఏఐ రంగం 10 లక్షలకు పైగా నిపుణుల కొరతను ఎదుర్కొనవచ్చని అంచనా వేసింది. ఏఐ నిపుణులకు గిరాకీ పెరుగుతున్న నేపథ్యంలో భారత్ తన కార్మిక శక్తికి ఈ నైపుణ్యంలో శిక్షణ అందించాల్సిన తక్షణావసరాన్ని బెయిన్ అండ్ కంపెనీ నివేదిక నొక్కి చెప్పింది. మరో రెండేళ్లలో ఏఐ ఉద్యోగావకాశాలు నిపుణుల లభ్యతతో పోలిస్తే 1.5-2 రెట్ల స్థాయిలో ఉండవచ్చని అంటోంది. ఇది సవాలుతో పాటు అవకాశం కూడా.
ప్రస్తుత సాంకేతిక నిపుణులకు ఏఐలో శిక్షణ ఇవ్వడం ద్వారా ఈ లోటును భర్తీ చేసుకోవచ్చని బెయిన్ అండ్ కంపెనీ భారత పార్ట్‌నర్ సైకత్ బెనర్జీ అన్నారు. 2027 నాటికి భారత ఏఐ రంగంలో ఉద్యోగావకాశాలు 23 లక్షలు దాటవచ్చని.. అప్పటికి ఏఐ నిపుణుల లభ్యత మాత్రం 12 లక్షలకు పెరగవచ్చని, ఈ నేపథ్యంలో మరో 10 లక్షల మందికి ఈ ఆధునిక సాంకేతికతలో శిక్షణ ఇప్పించవచ్చని నివేదిక పేర్కొంది. 2019 నుంచే ఏఐ ఉద్యోగావకాశాలు వెల్లువెత్తాయి. ఏటా 21 శాతం పెరుగుతూ వచ్చాయని, ఈ రంగంలో నిపుణులకు పారితోషికం ఏటా 11 శాతం పెరుగుతూ వచ్చింది. అయినప్పటికీ, ఈ రంగంలో నిపుణుల లభ్యత మాత్రం అంతగా పెరగలేదు.



# అమెరికాలో కుప్పకూలిన స్టాక్ మార్కెట్




అమెరికా స్టాక్ మార్కెట్లు నేడు ఆకస్మాత్తుగా కుప్పకూలిపోయాయి. దీంతో ప్రధాన సూచీలైన నాస్‌డాక్, ఎస్ అండ్ పి 500 వరుసగా 4 శాతం, 2.70 శాతం పడిపోయాయి. దీంతో ఏకంగా గంట వ్యవధిలోనే ఏకంగా %వి%4 ట్రిలియన్ల (రూ. 349 లక్షల కోట్లు)ను కోల్పోయింది. 2022 తర్వాత అమెరికాలోని టెక్నాలజీ స్టాక్‌లు అత్యంత పెద్ద ఇంట్రాడే నష్టాలను చవిచూడటం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ అమ్మకాలు కేవలం ఈక్విటీలు మాత్రమే కాకుండా, కార్పొరేట్ బాండ్‌లు, డాలర్, క్రిప్టోకరెన్సీ సహా అనేక ఇతర అంశాలపై కూడా ప్రభావితం చూపించాయి.మరోవైపు అమెరికా బాండ్ ధరలు కూడా పడిపోయాయి. ట్రంప్ సుంకాల నిర్ణయాలు ఆర్థిక పరిణామాలపై ఆందోళనలు సృష్టిస్తున్నాయి. కెనడా, మెక్సికో, చైనాతో సహా అనేక దేశాలపై ట్రంప్ కొత్త సుంకాలను ప్రకటించాయి. అలాగే భారతదేశంపై కూడా సుంకాల ప్రస్తావన తీసుకొచ్చారు. ఈ చర్యలు ప్రధానంగా వ్యాపారులు, పెట్టుబడిదారులకు అనిశ్చితిని పెంచాయి. ట్రంప్ సుంకాల విధానాలు, ఖర్చు కోతలు అమెరికా ఆర్థిక వ్యవస్థను నెమ్మదింపజేస్తాయని, మాంద్యం ప్రమాదాన్ని పెంచుతాయనే భయాలు నెలకొన్నాయి. దీంతో మదుపర్లు అమ్మకాల వైపు ఆసక్తి చూపారు. ట్రంప్ నిర్ణయాల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తుల వైపు ఆసక్తి చూపిస్తుండటంతో పెట్టుబడులు తగ్గి, అమ్మకాలు పెరిగాయి.. దీంతో నష్టాల బాటలో షేర్ మార్కెట్ నడుస్తున్నది.ఇక ట్రంప్ సన్నిహితుడు ఎలాన్ మస్క్ కు చెందిన టెస్లా షేర్లు సైతం 15 శాతం మేర కుదేలైంది. అమెరికా సమాఖ్య ప్రభుత్వ షట్ డౌన్, ట్రంప్ దూకుడు నిర్ణయాలు మార్కెట్ ను కుదిపేస్తున్నాయని ట్రేడ్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. కాగా, అంతర్జాతీయంగా బలహీన సంకేతాల నేపథ్యంలో, నేడు భారత స్టాక్ మార్కెట్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ కూడా నష్టాల్లో ట్రేడవుతున్నాయి

# హైదరాబాద్, చెన్నైల్లో రెండు కొత్త ప్లాంట్లు




కోల్‌కతా: ఆశీర్వాద్ పైప్స్‌లో వంద శాతం వాటా కలిగిన బెల్జియంకు చెందిన ఫ్లూయిడ్ మేనేజ్‌మెంట్ సంస్థ అలియాక్సిస్ వచ్చే రెండేళ్లలో భారత్‌లో కార్యకలాపాలను విస్తరించనున్నట్లు ప్రకటించింది. ఇందులో భాగంగా హైదరాబాద్, చెన్నైల్లో రెండు కొత్త ప్లాంట్లు ఏర్పాటు చేయనుంది. ఆశీర్వాద్ పైప్స్ సీఈఓ పార్థ సారథి బసు ఈ విషయం వెల్లడించారు. ఈ రెండు కొత్త ప్లాంట్ల ఏర్పాటు కోసం కంపెనీ వచ్చే రెండేళ్లలో రూ.400 కోట్లు ఖర్చు చేయనుంది. కొత్త ప్లాంట్ల ఏర్పాటుతో కంపెనీ వార్షిక ఉత్పత్తి సామర్థ్యం 3 లక్షల టన్నుల నుంచి 4 లక్షల టన్నులకు, మార్కెట్ వాటా ప్రస్తుత 12 శాతం నుంచి 18 శాతానికి పెరుగుతుందని బసు చెప్పారు. దేశ పైపులు, ఫిట్టింగ్స్ మార్కెట్లో అద్భుత అవకాశాలు ఉన్నట్టు తెలిపారు. ఈ కొత్త ప్లాంట్లతో పాటు కటక్, దుర్గాపూర్‌లోని రెండు ప్లాంట్ల ఉత్పత్తి సామర్థ్యాలను విస్తరించబోతున్నట్లు బసు చెప్పారు.

# బాహుబలి-2 రికార్డును క్రాస్ చేసిన 'ఛావా'



ఇటీవల విడుదలైన బాలీవుడ్ చిత్రం 'ఛావా' బాక్సాఫీసు వద్ద కలెక్షన్ల ప్రభంజనం సృష్టిస్తోంది. విక్కీ కౌశల్, రష్మిక మందన్న నటించిన ఈ చారిత్రక చిత్రం విమర్శలకు ప్రశంసలను దక్కించుకుని, రికార్డుల మోత మోగిస్తోంది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో విక్కీ కౌశల్ ఛత్రపతి శివాజీ తనయుడు 'శంభాజీ మహరాజ్' పాత్రలో జీవించాడు. కాగా, 'ఛావా' చిత్రం తాజాగా బాహుబలి-2 రికార్డును దాటేసింది. రాజమౌళి-ప్రభాస్ కాంబినేషన్లో వచ్చిన బాహుబలి-2 సినిమా బాలీవుడ్ లో రూ.510 కోట్లు వసూలు చేసింది. ఇప్పుడా కలెక్షన్లను 'ఛావా' అధిగమించింది. కేవలం 25 రోజుల్లోనే రూ.516 కోట్లు వసూలు చేసింది. ఓవరాల్ గా బాలీవుడ్ లో అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రాల్లో 'ఛావా' 6వ స్థానంలో ఉంది. 'ఛావా' చిత్రం ఫిబ్రవరి 14న రిలీజైంది.

# సినిమాలో అవకాశాలు తగ్గాయి

## యాడ్స్‌తోనే సంపాదిస్తున్నా : ప్రకాష్‌వారియర్

నటనపై ఆసక్తితో సినీరంగంలోకి అడుగుపెట్టింది. షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ఫేమస్ అయ్యింది.తర్వాత సినీరంగంలోకి నటిగా ఎంట్రీ ఇచ్చింది. కథానాయికగా ఆమె నటించిన ఫస్ట్ మూవీ సంచలన విజయం సాధించింది. ముఖ్యంగా అందులో ఆమె కనిపించిన సీన్స్ సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో దూసుకుపోయాయి. కట్ చేస్తే.. స్టార్ హీరోయిన్‌గా క్రేజ్ సొంతం చేసుకుంది. కానీ అం దం, అభినయం కట్టిపడేసిన ఈ బ్యూటీకి అదృష్టం మాత్రం కలిసిరావడం లేదు. ఆమె నటించిన చిత్రాలు డిజాస్టర్స్ కావడంతో నెమ్మదిగా అవకాశాలు తగ్గిపోయాయి. కానీ సోషల్ మీడియాలో గ్లామర్ ఫోజులతో మెంటలెక్కిస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆ బ్యూటీ మాట్లాడుతూ.. తనకు ఎవరూ అవకాశాలు ఇవ్వడం లేదని.. కానీ తాను మాత్రం సోషల్ మీడియా పేజీల ద్వారా ఆదాయం సంపాదిస్తున్నానని తెలిపింది హీరోయిన్ ప్రియా ప్రకాష్ వారియర్. ఒకే ఒక్క సినిమాతో మలయాళీ ప్రేక్షకుల హృదయాలను దోచుకున్న నటి ప్రియా ప్రకాష్ వారియర్. ఒమర్ లులు దర్శకత్వం వహించిన ఒరు అదార్ లవ్ చిత్రంలోని ఒక పాటలో కన్నుగీటుతూ కనిపించి ఒక్కసారిగా ఫేమస్ అయ్యింది. ఆ తర్వాత నెట్టింట తెగ ట్రెండ్ అయ్యింది. అలాగే మలయాళంలో వరుస ఆఫర్స్ అందుకుంది. ఒక్క రోజులోనే లక్షలాది మంది ఆ నటిని ఇన్‌స్టాగ్రామ్‌లో ఫాలో అయ్యారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ప్రకటనలు, ప్రమోషన్ ద్వారా దృష్టిని ఆకర్షించింది. దీనివల్ల స్టార్‌కు మంచి ఆదాయం వచ్చింది. ఈ విషయాన్ని ఆ స్టార్ స్వయంగా బహిరంగంగా చెప్పడంతో ఇప్పుడు అది సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సినిమా లేకపోయినా బ్రాండ్ల నుండి ప్రకటనలు వస్తున్నందుకు ఉపశమనం కలిగిస్తోందని తెలిపింది. కానీ తన లక్ష్యం మాత్రం సినిమాల్లో నటించడమే అని తెలిపింది.



# ఎనర్జిటిక్ డ్యాన్స్, గ్లామర్‌తో 'అది దా సర్‌ప్రైజ్'




వెంకీ కుడుముల దర్శకత్వంలో హీరో నితిన్ నటించిన రాబిన్ హుడ్ చిత్రం నుంచి అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న మూడవ సింగిల్ 'అది దా సర్‌ప్రైజ్'ను విడుదల చేశారు. మొదటి రెండు పాటలు బ్లాక్‌బస్టర్స్ అయిన తర్వాత ఈ పాటను ఇప్పుడు ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రంలో శ్రీలీల కథానాయికగా నటించింది. టైటిల్‌కి తగినట్లుగా, ఈ పాట కేతికా శర్మ పాత్ర చుట్టూ ఉన్న ఆశ్చర్యకరమైన, హాస్యభరితమైన సంఘటనల శ్రేణిని ప్రదర్శిస్తుంది. జివి ప్రకాష్ కుమార్ బీట్‌లతో కూడిన హై-ఎనర్జీ మాస్ పాటను అందించారు.ఈ ప్రత్యేక పాటలో కేతికా శర్మ ఎనర్జిటిక్ డ్యాన్స్ మూవ్స్‌తో తన గ్లామర్‌ని జోడించి, పాటను విజువల్ ట్రీట్‌గా మార్చింది. సోషల్ మీడియాలో ఇన్‌స్టంట్ హిట్‌గా నిలిచిన ఈ పాట థియేటర్స్‌లో ప్రేక్షకులను డ్యాన్స్ చేయించేలా పక్కాగా కనిపిస్తుంది. నీతి మోహన్, అనురాగ్ కులకర్ణి తమ అద్భుతమైన గాత్రాలతో ఈ పాటకు ప్రాణం పోశారు. అకాడమీ అవార్డు గ్రహీత చంద్రబోస్ రాసిన సాహిత్యం పాటకు అదనపు ఆకర్షణగా నిలిచింది. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ పాట వైబ్‌కి తగ్గట్టు మంచి ఎనర్జిటిక్‌గా ఉంది. ఈ పాటలో చివరి విజువల్స్‌లో నితిన్, శ్రీలీల కలిసి చేసిన డ్యాన్స్ పాటను నెక్స్ లెవెల్‌కి తీసుకు వెళ్ళింది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించిన రాబిన్‌హుడ్ సినిమా మార్చి 28న పెద్ద తెరపైకి రానుంది.


# రష్మికకు మద్దతుగా నిలిచిన కొడవ



కొడవ హక్కుల పరిరక్షణ సంస్థ కొడవ నేషనల్ కౌన్సిల్ నటి రష్మిక మందన్న భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. కొనసాగుతున్న రాజకీయ వివాదాల మధ్య ఆమెకు భద్రత కల్పించాలని కేంద్ర, కర్ణాటక హెూం మంత్రులను కోరింది. నటి రష్మిక మందన్న కర్ణాటకలోని కొడవ కమ్యూనిటీకి చెందినవారు. ఆమె బేస్ కొడగు ప్రాంతం. ఆమె కొడవ వారసత్వం కారణంగా నటిని అన్యాయంగా లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే రవి గనిగ నటిపై తీవ్ర విమర్శలు చేసిన నేపథ్యంలో ఈ అభ్యర్థన చేసింది. రష్మిక కృషి, ప్రతిభతో గొప్ప పేరు తెచ్చుకుంది. కొందరు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని.. ఆమెను అనవసరమైన రాజకీయ చర్చల్లోకి లాగుతున్నారని అధ్యక్షుడు నందినేర్వండ నాచప్ప ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమెను మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు. ఆమె ఎదుగుదలకు.. రాజకీయాలతో సంబంధం లేదని.. ఆమెను రాజకీయ నా యకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. కొందరు వ్యక్తులు, కళాత్మక స్వేచ్ఛ గురించి తెలియక, ఆమెను టార్గెట్ చేస్తున్నారని మండిపడ్డారు. కర్ణాటకలోని మాండ్య నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే రవికుమార్ గనిగ.. రష్మిక కన్నడ చిత్ర పరిశ్రమను నిర్లక్ష్యం చేసి బెంగళూరు అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి హాజరు కావడానికి నిరాకరించారని ఆరోపిస్తున్నారు. ఆమె 2010లో కన్నడ చిత్రం కిరిక్ పార్టీలో ఇండస్ట్రీలోకి అరంగేట్రం చేసిందని.. కానీ ఇప్పుడు ఎన్ని ఆహ్వానాలు ఇస్తున్నా ఆమె కర్ణాటకను సందర్శించడానికి నిరాకరిస్తుందని చెబుతున్నారు. రష్మికను ఒక కార్యక్రమానికి ఆహ్వానిస్తే కర్నాటక ఎక్కడ ఉందని అడిగిందని, ఆమెకు సరైన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రష్మికపై ఎమ్మెల్యే రవి విమర్శల నేపథ్యంతో వెంటనే భద్రత కల్పించాలని కోరారు నాచప్ప. రష్మిక ఇప్పటివరకు ఈ వివాదంపై ఎలాంటి స్పందన ఇవ్వలేదు. అయితే, సోషల్ మీడియాలో మాత్రం ఆమెకు మద్దతుగా అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు.

# 'చిరంజీవి నన్ను అలా పిలిచారనుకోలేదు..'

అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఇండస్ట్రీలోకి వచ్చి ఆ తర్వాత హీరోగా ఎదిగి.. తనకంటూ ఓ గొప్ప ఫ్యాన్ బేస్ ఏర్పరుకున్నారు నేచురల్ స్టార్ నాని. అయితే ఆయన సినిమాల్లో హీరోగా నటించడమే కాకుండా.. ప్రొడ్యూసర్‌గా కూడా అవతారం ఎత్తారు. 'వాల్‌పోస్టర్ సినిమా' అనే బ్యానర్‌పై ఆయన పలు చిత్రాలను నిర్మించారు. తాజాగా ప్రియదర్శి హీరోగా.. నటించి 'ది కోర్టు : స్టేట్ వర్సెస్ ఎ నోబడి' అనే సినిమాను కూడా నాని నిర్మించారు. ఈ సినిమా మార్చి 14వ తేదీన ప్రేక్షకుల ముందుకు రానుంది.ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా తనకు జరిగిన ఓ అనుభవాన్ని నాని మీడియాతో పంచుకున్నారు. హీరో నాగచైతన్య పెళ్లిలో నాని కారు దిగి వస్తుండగా.. మెగాస్టార్ చిరంజీవి ఎదురుగా వచ్చారట. ఆయన నానిని చూసి 'ప్రొడ్యూసర్ గారు బాగున్నారా?' అని పలకరిస్తే.. తనను కాదు అని నాని అనుకున్నారట. అశ్వినీదత్ వంటి గొప్ప ప్రొడ్యూసర్లు వస్తున్నారేమో అని వెనక్కి చూస్తే ఎవరూ లేరని నాని చెప్పారు. ఆ తర్వాత చిరంజీవి.. నానిని చూస్తూ 'మిమ్మల్నే ప్రొడ్యూసర్ గారు' అని అని హగ్ ఇవ్వడంతో షాక్ అయ్యాను అని నాని పేర్కొన్నారు.కాగా, 'దసరా' సినిమాతో సూపర్ హిట్ అందుకున్న దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో చిరంజీవి ఓ సినిమా చేస్తున్నారు. ఆ చిత్రానికి నాని నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమా త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది. 2026లో ఈ సినిమా విడుదలయ్యే అవకాశం ఉంది.



# నా సినిమా పోస్టర్ పై పేడ కొడితే నాకెలా ఉంటుంది?: రాజేంద్రప్రసాద్



రాజేంద్రప్రసాద్... ఒకానొక సమయంలో తెలుగు సినిమా హాస్యాన్ని పరుగులు పెట్టించిన కథానాయకుడు. రాజేంద్రప్రసాద్ కు ముందు తెలుగు సినిమాలలో హాస్యం ఉంది... ఆ తరువాత కూడా ఉంది. కాకపోతే కథలో అది ఒక భాగంగా మాత్రమే ఉండేది. అలా కాకుండా కథానాయకుడి చుట్టూ తిరిగే హాస్యంతో తనదైన మార్క్ చూపించడంలో రాజేంద్రప్రసాద్ సక్సెస్ అయ్యారు. ఆయన తరువాత ఆ స్థాయిలో ప్రభావితం చేసినవారు లేరనే చెప్పాలి. అలాంటి రాజేంద్రప్రసాద్ తాజాగా ఒక యూట్యూబ్ ఛానల్ వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఒక విషయాన్ని గురించి ప్రస్తావించారు. "ఒక రోజు నేను ఎన్టీ రామారావుగారి దగ్గరికి వెళ్లాను. నేను డల్ గా ఉండటం చూసి ఆయన కారణం అడిగారు. నా సినిమా పోస్టర్ పై 'పేడ' కొట్టారు అని చెప్పాను. ఆ మాట వినగానే ఆయన పెద్దగా నవ్వారు. ఎవరో పనిగట్టుకుని వచ్చి నీ పోస్టర్ పై పేడ కొట్టారు అంటే నువ్వు ఎదుగుతున్నావని అర్థం. దానికి నువ్వు సంతోషపడాలిగాని బాధపడకూడదు" అని అన్నారు."పెద్దాయన ఆ మాట చెప్పిన తరువాత నా ఆలోచనా విధానం మారిపోయింది. అప్పటి నుంచి ఏదైనా పాజిటివ్ గా తీసుకోవడం మొదలుపెట్టాను. సెట్లో రాజేంద్రప్రసాద్ తో కొంచెం కష్టమే అని చెప్పుకుంటూ ఉంటారు. నిజంగానే నేను సెట్లో ఉంటే కాస్త అల్లరిగా... గొడవగానే ఉంటుంది. సీన్ పర్ఫెక్ట్ గా రావడం కోసం వంశీ, నేను పోట్లాడుకునే వాళ్లం. నిజంగానే నేను కాస్త తేడా అయితే రేలంగి నరసింహారావు నాతో 35 సినిమాలు ఎందుకు తీస్తారు? క్రియేటివిటీ విషయంలో గొడవపడటంలో తప్పు లేదు" అని అన్నారు.